

ఖానాపూర్ : పింఛన్‌దారులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే అభ్యర్థి జాన్సన్ నాయక్



పెంబి : హోటల్‌లో టీ చేస్తూ ఓట్లు అభ్యర్థిస్తున్న బీఆర్‌ఎస్ నాయకులు



ఖానాపూర్‌రూరల్ : బీర్నందిలో ప్రచారం చేస్తున్న నాయకులు

# ఆశీర్వదిస్తే అభివృద్ధి చేస్తా

- బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి భూక్యా జాన్సన్ నాయక్
- పలు చోట్ల ప్రచారం
- బీఆర్‌ఎస్‌లో భారీగా చేరికలు

ఖానాపూర్, నవంబర్ 8: ప్రజలు తనను ఆశీర్వదించి కారు గుర్తుకు ఓటు వేస్తే ఖానాపూర్ నియోజకవర్గాన్ని అన్నిరంగాల్లో అభివృద్ధి చేస్తానని బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి భూక్యా జాన్సన్ నాయక్ పేర్కొన్నారు. బుధవారం ఖానాపూర్‌లోని శాంతినగర్ కాలనీలో బీజేపీ పార్టీకి చెందిన మాజీ వార్డు మెంబర్ చాకలి లింగన్నతో పాటు 150 మంది మహిళలు, నాయకులు బీఆర్‌ఎస్‌లో చేరారు. వారికి జాన్సన్ నాయక్ బీఆర్‌ఎస్ కండువా కప్పి పార్టీలో అహ్వానించారు. మున్సిపల్ చైర్మన్ అంకం రాజేందర్, కౌన్సిలర్ కావలి సంతోష్, నాయకులు సురేశ్, సక్కారాం శ్రీని వాస్, ద్యావతి రాజేశ్వర్, వెంకటప్పయ్య, శంకర్, చుక్కల నరేశ్, కిషన్, సోయబ్ పాల్గొన్నారు.

### బీఆర్‌ఎస్‌తోనే గ్రామాలాభివృద్ధి

కడెం, నవంబర్ 8 : గిరిజన, ఆదివాసీ గ్రామాలాభివృద్ధి బీఆర్‌ఎస్‌తోనే సాధ్యమని ఖానాపూర్ బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి భూక్యా జాన్సన్ నాయక్ పేర్కొన్నారు. గంగాపూర్ గ్రామంలో ఆయన స్థానిక నాయకులతో కలిసి ప్రచారం నిర్వహించారు. ప్రజలు బీఆర్‌ఎస్‌ను ఆశీర్వదించాలని ఆయన కోరారు. బీఆర్‌ఎస్ ఉమ్మడి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం రాజేశ్వర్ గౌడ్, మండల అధ్యక్షుడు జొన్నల చంద్రశేఖర్, జడ్పీటీసీ పురపాటి శ్రీనివాస్‌రెడ్డి, రైతుబంధు సమితి మండల అధ్యక్షుడు నల్ల జీవన్‌రెడ్డి, జడ్పీ కో–ఆప్షన్ సభ్యుడు రఫీక్‌హైమద్, పెంబి జడ్పీటీసీ జానుబాయి, నాయకులు బాపురావు, చక్రపాణి, సర్పంచ్‌లు ఆరంపెల్లి శాంతచంద్రవాస్, సదర్ లాల్, నాయకులు హైమద్, ముబారక్, ఇస్లావత్ గంగన్న, ఆనంద్ పాల్గొన్నారు. కాగా టీఎన్‌టీ యూటీ రాష్ట్ర కార్య నిర్వాహక కార్యదర్శి తౌటం సత్యం బీఆర్‌ఎస్‌లో చేరారు. జాన్సన్‌నాయక్ కండువా కప్పి ఆయనను పార్టీలోకి ఆహ్వానించారు. బింగి శివయ్య, గంగాధర్, నాగరాజు, తాళ్లపెల్లి రాజేశ్వర్, గుర్రం రాజారాంరెడ్డి, స్థానిక నాయకులు, తదితరులున్నారు. నవాబుపేట, లక్ష్మీపూర్ గ్రామాల్లో బీఆర్‌ఎస్ నాయకులు ఇంటింటా ప్రచారం చేశారు. స్థానిక సర్పంచ్ విజయరాజన్న బీఆర్‌ఎస్ కార్య కర్తలు, తదితరులు పాల్గొన్నారు.

### దస్తురాబాద్‌లో..

దస్తురాబాద్, నవంబర్ 8 : బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి జాన్సన్ నాయక్ సమక్షంలో మండల బీజేవైఎం యూత్ అధ్యక్షుడు నిమ్మతోట శివ కుమార్‌తో పాటు యూత్ సభ్యులు బీఆర్‌ఎస్‌లో చేరారు. వారికి కండువా కప్పి పార్టీలోకి ఎమ్మెల్యే అభ్యర్థి జాన్సన్ నాయక్ ఆహ్వానించారు.క్షే నాయకులు నన్న రాజు కుమార్,వంగల సాయి కుమార్,తదితరులు ఉన్నారు.

### పెంబిలో..

పెంబి, నవంబర్ 8: మండల కేంద్రంలో ఇంటింటా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కారు గుర్తుకు ఓటు వేసి జాన్సన్ నాయక్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు సల్లా నరేందర్ రెడ్డి, సర్పంచ్‌లు పూర్ణచందర్ గౌడ్, తానాజీ, మహేందర్, నాయకులు భూక్యా గోవింద్, గాండ్ల శంకర్, రూప్‌సింగ్, సుతారి మహేందర్, రాజేందర్, నారాయణ, నర్సారెడ్డి, శ్రీనివాస్, షబ్బీర్‌ఖాన్, బోరే శేఖర్, జ్ఞానేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

### ఖానాపూర్ మండలంలో..

ఖానాపూర్ రూరల్, నవంబర్ 8 : పలు గ్రామాల్లో నాయకులు ముమ్మరంగా ప్రచారం చేశారు. జాన్సన్ నాయక్‌కు ఓటు వేసి గెలిపించాలని కోరారు. బీర్నంది గ్రామంలో బీఆర్‌ఎస్ కార్యాలయాన్ని ప్రారంభించారు. ఎంపీపీ మోహిద్, సర్పంచ్ లక్ష్మణ్ రావు, మండల అధ్యక్షుడు రాజగంగన్న, కొక్కుల ప్రదీప్, గుగ్గిల రాజేందర్, బక్కశెట్టి కిశోర్, కరిపె శ్రీనివాస్, కౌట మహేశ్, పెద్ది మల్లేశ్, రాజన్న, భూమేశ్ పాల్గొన్నారు

### కుమ్మరితండాలో..


ఉట్నూర్ రూరల్, నవంబర్ 8 : కుమ్మరితండా గ్రామంలో వైస్ ఎంపీపీ దావులే బాలాజీ, బీఆర్‌ఎస్వీ జిల్లా అధ్యక్షుడు ధరణి రాజేశ్‌తో కలిసి గ్రీన్ ఇండియా ఛాలెంజ్ డైరెక్టర్ బదావత్ పూర్ణ చందర్ నాయక్ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఖానాపూర్ నియోజకవర్గ అభివృద్ధి చెందాలంటే బీఆర్‌ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి భూక్యా జాన్సన్ నాయక్‌ను అధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఉప సర్పంచ్ చందర్, ముకుంద్‌రావు, ఇందల్, రావుసింగ్, ఉత్తం, అశోక్, భీంరావు, శ్యాం, గ్రామస్తులు ఉన్నారు. అదేవిధంగా గంగన్నపేట్ గ్రామంలో సీనియర్ నాయకుడు మర్సుకోల తిరుపతి నాయకులతో కలిసి ఇంటింటికి తిరుగుతూ కారు గుర్తుకు ఓటు వేయాలని ప్రచారం నిర్వహించారు. ఉప సర్పంచ్ కోల సత్తన్న, బీఆర్‌ఎస్ మండల ప్రధాన కార్యదర్శి సెడ్మకి సీతారం, భక్తు రాజన్న, రాజమణి, రంజనా బా యి, భూమన్న, బలవంత్, ముంజం అను దీప్, ఆశన్న, కేశవ్, గంగేశ్వర్, పోసక్క, దూట మహేం దర్, సాజిత్ సిద్దిఖీ, ఎండీ మక్బూల్, గంగరాజు, మల్లయ్య, సురేశ్, యాదవ్, సోము, వసంత్ పాల్గొన్నారు. దంతన్‌పెల్లి గ్రామంలో డీసీసీబీ డైరెక్టర్ ప్రభాకర్ రెడ్డి, బీఆర్‌ఎస్ సీనియర్ నాయ కుడు దాసండ్ల ప్రభాకర్ నాయకులు ముమ్మర ప్రచారం నిర్వహించారు. బీఆర్‌ఎస్ పార్టీని గెలిపించి మూడోసారీ కేసీఆర్‌ని ముఖ్యమంత్రిగా చేయాలని కోరారు. బీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు కందుకూరి రమేశ్, ముజీబ్, బీఆర్‌ఎస్ గ్రామాధ్యక్షుడు సులేమన్ యాఫై, నాయకులు ఉపాధ్యక్షుడు నవీన్, సందీప్ రెడ్డి, ఏసు, దావీద్, రజాక్, రవి, నదీమ్, సురేశ్ ఉన్నారు. హస్నాపూర్ గ్రామంలో సర్పంచ్ ఉపేందర్, ఎంపీటీసీ శారద కారుగుర్తుకు ఓటు వేయాలని బీఆర్‌ఎస్ నాయకులతో కలిసి ప్రచారం చేశారు. అజయ్, వసంత్, ప్రకాశ్, జ్ఞానోబా, రామ్, సుభాష్, మాను, నాందేవ్ ఉన్నారు. చాందూరి గ్రామంలో మాజీ సర్పంచ్ నైతం లక్ష్మీబాయి నాయకులతో కలిసి ప్రచారం నిర్వహించారు. కారు గుర్తుకు ఓటు వేసి బీఆర్‌ఎస్ పార్టీని గెలిపించాలని కోరారు. సీనియర్ నాయకుడు బామాజీ పటేల్, రాజేశ్వర్ పటేల్, రామ్‌కిషన్, మారుతి, నాయకులు గ్రామస్తులు ఉన్నారు. గంగన్నపేట్ గ్రామంలో సీనియర్ నాయకుడు మర్సుకోల తిరుపతి హోటల్‌లో పూరీలు చేస్తూ నాయకులతో కలిసి ప్రచారం నిర్వహించారు. దంతన్‌పెల్లికి చెందన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు కొమటిరెడ్డి మల్లారెడ్డి మంగళవారం హైదరాబాద్‌లో కేటీఆర్ సమక్షంలో బీఆర్‌ఎస్ పార్టీలో చేరారు. బుధవారం డీసీసీబీ డైరెక్టర్ ప్రభాకర్‌రెడ్డి నాయకులతో కలిసి సన్మానించారు. ముజీబ్, బీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు కందుకూరి రమేశ్, సీనియర్ నాయకుడు దాసండ్ల ప్రభాకర్, సులేమన్ యాఫై, సందీప్ రెడ్డి, లక్ష్మారెడ్డి, యేసు, తదితరులు పాల్గొన్నారు.



కడెం: గంగాపూర్‌లో మాట్లాడుతున్న బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి భూక్యా జాన్సన్‌నాయక్



దస్తురాబాద్ : ఎమ్మెల్యే అభ్యర్థి జాన్సన్ నాయక్ సమక్షంలో చేరిన బీజేపీ నాయకులు



ఉట్నూర్‌రూరల్ : కుమ్మరితండాలో ప్రచారం చేస్తున్న నాయకులు



ఉట్నూర్‌రూరల్ : హోటల్‌లో పూరీలు చేస్తున్న మర్సుకోల తిరుపతి, నాయకులు

## షార్ట్ సర్క్యూట్‌తో పూరి గుడిసె, ఇల్లు దగ్ధం

దస్తురాబాద్, నవంబర్ 8 : బుట్టాపూర్ గ్రామంలోని వడ్డెర కాలనీలో మంగళవారం రాత్రి గుండుగుల రాజేందర్ ఇల్లుకు షార్ట్ సర్క్యూట్ జరిగింది. దీంతో పూరి గుడిసె, ఇల్లు పూర్తిగా దగ్ధమైంది. రాజేందర్ గల్ఫ్‌కు వెళ్లాడు. బెడ్లు, వస్తువులు, డబ్బులు, బంగారం, ఆహార పదార్థాలు పూర్తిగా దగ్ధమయ్యాయి. దాదాపురూ 3 లక్షల వరకు నష్టం జరిగింది. బుధవారం ఘటనా స్థలాన్ని ఆర్ఐ గంగన్న పరిశీలించారు. నష్టాన్ని ఉన్నత అధికారులకు నివేదిస్తానని పేర్కొన్నారు. బీఆర్‌ఎస్ అభ్యర్థి భూక్యా జాన్సన్ నాయక్ ఘటనా స్థలాన్ని ఇల్లును పరిశీలించారు. వివరాలను అడిగి తెలుసుకున్నారు. బాధిత కుటుంబానికి అండగా ఉంటానాని హామీ ఇచ్చారు.



ఘటనా స్థలాన్ని పరిశీలిస్తున్న ఆర్ఐ గంగన్న

## కేసీఆర్‌ను విమర్శిస్తే ఊరుకునేది లేదు

ఖానాపూర్, నవంబర్ 8 : సీఎం కేసీఆర్‌పై కాంగ్రెస్ నాయకులు అనుచిత వాఖ్యలు చేస్తే ఊరుకునేది లేదంటూ బీఆర్‌ఎస్ శ్రేణులు మండిపడ్డారు. బుధవారం ఖానాపూర్‌లోని ఎమ్మెల్యే అభ్యర్థి భూక్యా జాన్సన్‌నాయక్ నివాసంలో సాయంత్రం బీఆర్‌ఎస్ నాయకులు విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఆదిలాబాద్ జిల్లాలోని ఉట్నూర్ మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన కాంగ్రెస్ బహిరంగ సభలో రేవంత్‌రెడ్డి, ఎమ్మెల్యే రేఖానాయక్ సీఎం కేసీఆర్‌ను ద్వేషిస్తూ మాట్లాడడాన్ని తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా మండలాధ్యక్షుడు రాజగంగన్న మాట్లాడుతూ 75 ఏండ్ల పాలనలో కాంగ్రెస్ నాయకులు రాష్ట్రం కోసం ఏం చేశారంటూ నిలదీశారు. ఓటుకు నోటు కేసులో దొరికిన వ్యక్తి రేవంత్‌రెడ్డి అని, ఎమ్మెల్యే అభ్యర్థుల టికెట్ల కోసం పైసలు వసూలు చేశారని మండిపడ్డారు. సీఎం కేసీఆర్‌ను ఖానాపూర్ ఎమ్మెల్యే రేఖానాయక్ అనుచిత వాఖ్యలు చేయ డం సరికాదని, నియోజకవర్గంలో పైస్థాయికి తీసుకొచ్చిన మహనుభావుడు అని పేర్కొన్నారు. మున్సిపల్ చైర్మన్ రాజేందర్, పెంబి జడ్పీటీసీ జానుబాయి, నాయకులు సురేశ్, ఖలీల్, వీరేశ్, కిశోర్, కౌన్సిలర్లు, సర్పంచ్‌లు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## ఓటు హక్కును ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలి

పెంబి, నవంబర్ 8 : ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలని జడ్పీ సీఈవో సుధీర్‌బాబు పేర్కొన్నారు. బుధవారం మండల కేంద్రంతోపాటు పలు గ్రామాల్లో పోలింగ్ కేంద్రాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోలింగ్ కేంద్రాల్లో ఓటర్లకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా అన్ని చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. ప్రతి ఒక్కరూ ఓటు వేసి సమర్థవంతమైన నాయకులను ఎన్నుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఎంపీడీవో సుధాకర్ రెడ్డి, ఎంపీవో చిక్యాల రత్నార్‌రావు తదితరులు పాల్గొన్నారు.